31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

శుక్రవారం 17 ఏప్రిల్ 2026

పేజీలు : 8

ఎసిబి దాడి నేపథ్యంలో..

## మున్సిపాలనలో మార్పు వచ్చేనా?

**-ఎసిబి దాడి నేపథ్యంలో..**
**మున్సిపాలనలో మార్పు వచ్చేనా?**



(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి, హుజురాబాద్)

హుజురాబాద్ మున్సిపాలిటీకి చెందిన అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్ సుధాకర్ రెడ్డి బుధవారం పట్టపగలు నడిరోడ్డుపై రూ. 50 వేల లంచం తీసుకుంటూ.. అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడిన నేపథ్యంలో ఇకనైనా మున్సిపాలనలో మార్పు వచ్చేనా? అనే చర్చ స్థానికంగా జరుగుతోంది. ఇటీవల మున్సిపాలిటీ అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు జరిగిన కొత్త పాలకవర్గం వచ్చినప్పటికీ.. పాలన లో మాత్రం పెద్దగా మార్పు కానరావడం లేదు. కొత్త పాలకవర్గంతో పాటు అధికారులు, సిబ్బంది యాక్టివ్ గా పనిచేస్తున్నారనే భావన ఇప్పటి వరకు ప్రజలకు కలగడం లేదంటే.. పరిస్థితి ఏవిధంగా -2లో

## బాధితులకు భరోసా కేంద్రాలు

# కొండంత అండ

- కేంద్ర పనితీరును అడిగి తెలుసుకున్న అడిషనల్ డీజీపీ చారు సిన్హా
- నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని ఆదేశం
- కరీంనగర్ భరోసా కేంద్రం తనిఖీ





చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 16 : లైంగిక వేధింపులకు గురైన మహిళలు, చిన్నారులకు సురక్షితమైన వాతావర ణంలో చేయూతను అందించి, వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు 'భరోసా' కేం ద్రాలు కొండంత అండగా నిలుస్తున్నా యని రాష్ట్ర అడిషనల్ డీజీపీ (సీఐడీ & ఏసీబీ) చారు సిన్హా పేర్కొన్నారు. గురు వారం కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా కొత్తపల్లిలో ఉన్న 'భరోసా' కేంద్రాన్ని ఆమె సందర్శించి, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలను తనిఖీ చేశారు.

**రికార్డుల పరిశీలన**
**- సిబ్బందికి సూచనలు**

కేంద్రంలోని ప్రతి విభాగాన్ని సందర్శించిన అడిషనల్ డీజీపీ, సిబ్బందితో మాట్లాడి పనితీరును సమీక్షించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆ మె, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహిం చాలని సూచించారు. బాధితులకు తక్షణ న్యాయ సహాయం, -2లో

జగిత్యాల జనగర్జన సభను

## విజయవంతం చేయాలి





- సభ ఏర్పాట్లను పరిశీలించిన సభ ఇన్చార్జిలు

చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 16 : ఈనెల 20న జగిత్యాలలో జరిగే జగిత్యాల జనగర్జన సభను విజయవంతం చేయాలని జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి, ఎమ్మె ల్సీ తక్కలపల్లి రవీందర్రావులు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి జీవన్రెడ్డి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్.రమణల తో కలిసి కేసిఆర్ బహిరంగసభ ఏర్పా ట్లపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మినీ స్టేడి యంలో సభ ఏర్పాట్లను వారు పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఈనెల 20న జగిత్యాలలో జరిగే కేసిఆర్ బహిరంగ సభకు జగిత్యాల జిల్లా నుండే కాకుండా ఉమ్మడి కరీంనగర్, ఇతర జిల్లాల నుండి భారీగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. సభకు వచ్చే వారికి ఏలాంటి ఇబ్బందులు కలగకుండా బిఆర్ఎస్ శ్రేణులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## నేరం చేస్తే శిక్ష తప్పదు

**-జగిత్యాల ఎస్పీ అశోక్కుమార్**
**-ఈ ఏడాది 20 కేసుల్లో నిందితులుగా ఉన్న 36 మందికి జైలు శిక్షలు**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 16 : కోర్టు కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా చేయడం, శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కోర్టు కేసులకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షల పడేలా కృషి చేసిన పీపీలు రామకృష్ణ రావు, ప్రణయ్, రాజేష్ లను అభినందించి శాలువతో సత్కరించి ప్రశంస పత్రాలను అందజే శారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ నిందితులకు శిక్షపడుటలో పోలీసుల తో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలక పాత్రని, పోలీసు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సమన్వయంతో నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా కృషి చేయాలని సూచించారు. ప్రధాన కేసుల్లో నిందితులకు జీవిత ఖైదుపడేలా కృషి చేసి శిక్షల శాతం పెరిగేలా పని చేయ టం అభినదనియని అన్నారు. పోలీస్ అధికారులు న్యాయాధికారులతో సమ న్వయం పాటిస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. పోక్సో, హత్య కేసులను ప్రధాన మైనవిగా భావించి ముందుకు సాగాలని సూచించారు. గడిచిన రెండు నెలల్లో 20 కేసుల్లో నిందితులుగా ఉన్న 36 మందికి జైలు శిక్షలు కోర్ట్ ద్వారా విదించడం జరిగిందని తెలిపారు.

నేరాల నివారణతో పాటు

## త్వరితగతిన ఛేదించాలి

**జగిత్యాల ఎస్పీ అశోక్కుమార్**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 16 : సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్లో ఆయన పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. గత నెలలో నమోదైన నేరాలపై సమగ్రంగా చర్చించిన ఎస్పీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జీషీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి నాణ్యమైన, సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ కేటగిరీలలో ఉన్న హిస్టరీ షీట్లను సమీక్షించి నేరస్తుల కదలికలపై నిఘా పెంచాలని సూచించారు. -2లో

## కంటి రక్షణతో సురక్షిత ప్రయాణం

-ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి



**చురకలు విలేకరి,ధర్మపురి, ఏప్రిల్ 16 :** కంటి చూపు రక్షణతోనే సురక్షిత ప్రయాణం చేయవచ్చని ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి అన్నారు. గురువారం అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆటో ట్రాలీ మరియు ప్యాసింజర్ ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. డ్రైవర్లు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకుంటూ కంటిని సురక్షితంగా కాపాడుకోవాలని తద్వారా గమ్యస్థానాన్ని ఎటువంటి ఇబ్బంది లేకుండా చేరుకోవచ్చని తెలిపారు. డ్రైవర్లు అందరూ ప్రభుత్వం విధించిన ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెండేంట్ రవి, ఎస్ఐలు జి మహేష్, రవీందర్ ఆఫ్తాల్మిక్ అసిస్టెంట్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని కలిసిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 16 :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన “అల్ఫోర్స్” నరేందర్ రెడ్డి ఢిల్లీలో ఆయన నివాసంలో చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యంతో మర్యాదపూర్వకంగా కలిశారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 16. :** రామగిరి మండలం సుందిళ్ల గ్రామానికి నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అలాగే తమ గ్రామమైన సుందిలకు నిధులు విడుదలకు సహకరించిన దుద్దిల్ల శీను బాబుకు కి గ్రామ సర్పంచ్ ముసుకుల నరేందర్ రెడ్డి, ధన్యవాదాలు తెలిపారు. సి ఎస్ ఆర్ సింగరేణి నిధుల కింద వైకుంఠ రథం, డెడ్ బాడీ ఫ్రిడ్జ్, మరియు చిల్డ్రన్ పార్కులకు 33 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. సుందిళ్ల గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ వహించి తమకు నిధులు విడుదల చేయించిన మంత్రి శ్రీధర్ బాబును సుందిళ్ల ప్రజలు రుణపడి ఉంటారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే తమ గ్రామంలో మిగిలిపోయిన పనులు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి మరిన్ని నిధులు విడుదల చేసేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ నిధులు విడుదలపై సుందిళ్ల దేవస్థానం చైర్మన్ కోరు కొప్పుల సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ జనగామ సదానందం, వార్డు సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## గుండారంలో మహిళ ఆత్మహత&



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 16 :** ఎల్లారెడ్డి పేట మండలు గుండారం గ్రామంలోని పోచమ్మ తండాలో అజ్మీర అనిత (35) గురువారం ఉదయం ఇంట్లో ఏవరులేని సమయంలో ఉరివేసుకొని బలవన్మరణం చెందినది, మృతురాలి భర్త మస్కట్ లో ఉంటున్నాడు.. వీరికి కూతురు, కుమారుడు ఉన్నారు.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ రాహుల్ రెడ్డి తెలిపారు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### ఎసిబి దాడి నేపథ్యంలో..

# మున్సిపాలనలో మార్పు వచ్చేనా?

**మొదటి పేజీ తరువాయి...** ఉందొ అర్థం చేసుకోవచ్చు. ఈసారి మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు ఎక్కువ మంది కౌన్సిలర్లు కొత్తవారే ఎన్నికయ్యారు. వీరికి పాలనానుభవం కూడా తక్కువగానే ఉంది. అయిదు.. కౌన్సిల్ కు అధికారు లకు మధ్య గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది. ఇక్కడ అధికార యంత్రాంగాన్ని, సిబ్బం దిని ముందుండి నడపాల్సిన కమిషనర్ కనీసం రోజుకు ఒక్కసారైనా రోడ్డు పై కనిపించిన పాపాన పోవడం లేదు. అస లు అయన ఏం చేస్తున్నారు? స్థానికంగా ఉంటున్నారా? పారిశుధ్య పనులను ఎప్ప టికప్పుడు పర్యవేక్షిస్తున్నారు? ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేస్తున్నారా? ని పలువురు ప్రశ్నిస్తున్నారు. గతంలో మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో విధులు నిర్వహించిన కమిషనర్.. ప్రస్తుతం మున్సిపాలిటీ లో విధులు నిర్వహిం చేందుకు ఎందుకు ఇబ్బంది పడుతు న్నారు? అవగాహనా లేకనా? లేక కావా లనే దూరంగా ఉంటున్నారా? అసలు ఇక్కడ పనిచేయడం ఆయనకు ఇష్టం ఉందా? లేదా? అనే చర్చ జరుగుతోంది. అంబే ద్కర్ జయంతి వేడుకలకు కూడా కమి షనర్ దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**ఎక్కడ చూసినా సమస్యలే..**

హుజురాబాద్ మున్సిపాలిటీలో ఎక్కడ చూసినా సమస్యలే కనిపిస్తున్నాయి. ప్ర భుత్వం 99 రోజుల ప్రణాళిక కార్యక్ర మం మున్సిపాలిటీల్లో తీసుకోగా.. ఇక్కడ మాత్రం ఈ కార్యక్రమం ముందుకు సా గడం లేదు. చాలా మంది కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఏప్రిల్ 2న వార్డుల్లో సభలు నిర్వహించారు. ఐతే.. టెంట్లు వేసి కుర్చీలు వేసి అవి ఎందుకు నిర్వహించారో.. దాని ఉద్దేశ మేమిటో.. అటు అధికారులకు ఇటు ప్రజలకు ప్రజాప్రతినిధులకు తెలియడం లేదు. పాలకవర్గం వచ్చి రెండు నెలలు గడిచినా ఏ ఒక్క పని చేపట్టలేదు. శివారు కాలనీల్లో డ్రైనేజీలు, రోడ్లు, వీధిదీపాలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించి సమస్యలున్నాయి. కౌన్సిలర్లు ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి గెలిచారు. ఇప్పటి వరకు ఎలాంటి నిధులు రాలేదని వారు నిరాశ చెందుతున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పటికే గత ప్రభుత్వ హయాం లో నిర్మించారు. వాటి కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. పట్టణంలో కోతుల బెడద, కుక్కల బెడద తీవ్రంగా ఉంది. ఎసిబి దాడితో.. హుజురాబాద్ మున్సిపాలిటీ అవినీతి కేంద్రంగా ఉందనే భావన ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. ఐతే.. మున్సిపాలిటీని గాడిలో పెట్టేందుకు, అవినీతి ముద్రను చెరిపేసేందుకు మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# బాధితులకు భరోసా కేంద్రాలు..

**మొదటి పేజీ తరువాయి.....** కౌన్సిలింగ్ అందించడంలో ఏమాత్రం జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. శిక్షల శాతం పెరగాలి: ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. “తెలంగాణ పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు మంచి సత్ఫలితాలను ఇస్తున్నాయి. లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా పక్కాగా ఆధారాలను సేకరించాలి. బాధితులకు ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి” అని అధికారులను ఆదేశించారు. 2024 డిసెంబర్లో ప్రారంభమైన ఈ కేంద్రం, బాధితులకు పోలీస్ స్టేషన్లు మరియు ఆసుపత్రులకు తిరిగే ఇబ్బంది లేకుండా ఒకే చోట అన్ని సేవలు అందించడం అభినందనీ యమన్నారు.తనిఖీ అనంతరం భరోసా కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ వెంకటస్వామి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ పుల్లయ్య, ఎస్సై అనూష, భరోసా కేంద్రం సిబ్బంది పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# నేరాల నివారణతో పాటు...

**మొదటి పేజీ తరువాయి....** జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుంచి వచ్చే గంజాయి సరఫరా మార్గాలను గుర్తించి కీలక వ్యక్తు లపై కేసులు నమోదు చేసి రవాణాను కట్టడి చేయాలని ఆదేశించారు. వేసవిలో జరిగే దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగు మరింత అప్రమత్తం గా నిర్వహించాలని సూచించారు. తెలం గాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న “ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక” లో భాగంగా 99 రోజులలో పోలీస్ శాఖ తరపున నిర్వహిస్తున “అరైవ్..అలైవ్” కార్యక్రమాలను విజయవంతంగా అమ లు చేయాలని సూచించారు. ప్రజల సమ స్యలను వేగంగా పరిష్కరించడం, నేరాలను నియంత్రించడం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం, రోడ్డు భద్రతా చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఇటీవల జరిగిన శ్రీరామనవమి, రంజాన్, హనుమాన్ చిన్న జయంతి వేడుకలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఎస్పీ తెలిపారు. రానున్న బక్రీద్, హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలను కూడా ప్రణాళిక ప్రకారం శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అన్ని స్థాయిల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభకనబరిచిన అధిరులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో ఎస్బి డిఎస్పీ వెంకటరమణ, సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ, జగిత్యాల, మెట్ పల్లి డిఎస్పిలు రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## లక్ష మందితో జగిత్యాల కెసిఆర్ సభ

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 16 :** ఈనెల 20న, జగిత్యాలలో బిఆర్ ఎస్ నిర్వహిస్తున్న కెసిఆర్ బహిరంగ సభకు ధర్మపురి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని ధర్మపురి ఇంచార్జ్, ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు పిలుపునిచ్చారు.గురువారంఆయన వెల్గటూర్ మండల ముఖ్యకార్యకర్త ల సమావేశంలో పాల్గొని సభను విజవంతం చేయడానికి దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగాఎమ్మెల్సీ రవీందర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను మండల నాయకులుశాలువాలతోసన్మానించి స్వాగతం పలికారు. జగిత్యాల సభను లక్ష మందితోనిర్వహిస్తామని, ధర్మపురినియోజకవర్గం నుండి 15 వేల మందికి తగ్గకుండా పాల్గొనేలా లక్ష్యం పెట్టుకున్నామని తెలిపారు. వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరే నాయకుల సంఖ్య పెరగడం శుభపరిణామమని, కార్యకర్తలు, నాయకులుసకాలంలో జగిత్యాల బహిరంగ సభకుచేరుకొని విజవంతం చేయాలని రవీందర్రావు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచందర్గౌడ్, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా

**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఏప్రిల్ 16,::--** కోరుట్ల పట్టణంలో నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడి నిర్వహించారు. మాదాపూర్ ఎక్స్ రోడ్ వద్ద పంచుల సమక్షంలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.అరెస్ట్ చేసిన తునికి రాకేష్ (=/శీ: మోతే గ్రామం, జగిత్యాల రూరల్ మండలం)మధు (=/శీ: మోతే గ్రామం జగిత్యాల రూరల్ మండలం)వారి వద్ద నుండి గంజాయి రెండు సెల్ ఫోన్లు ఒక స్కూటీ స్వాధీనం చేసుకున్నారు.పరిశీలనలో కోరుట్ల పట్టణానికి చెందిన పూసల వెంకటేష్ అనే వ్యక్తి హైదరాబాద్ నుంచి గంజాయిని తీసుకువచ్చి వీరికి సరఫరా చేస్తున్నట్టు వెలుగులోకి వచ్చింది. దీంతో అతడిని కూడా అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి కొంత గంజాయి ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా ముగ్గురు నిందితుల వద్ద నుండి సుమారు 65 గ్రాముల గంజాయి (అంచనా విలువ రూ. 2,000/-), మూడు సెల్ ఫోన్లు ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు.

# చట్టం ఉన్నా... చల్లని చెయ్యి దొరకని వృద్ధులు

(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)



జీవితమంతా పిల్లల కోసం త్యాగాలు చేసిన తల్లిదండ్రులు... చివరికి అదే పిల్లల చేతుల్లో నిరాధరణకు గురవుతుంటే, అది కేవలం కుటుంబ విషాదం మాత్రమే కాదు.. సమాజం మొత్తం వైఫల్యానికి ప్రతిబింబం. చట్టాలు ఉన్నా, వ్యవస్థలు ఉన్నా, వృద్ధుల కన్నీళ్లు ఆగకపోవడం మనిషి విలువలు ఎంతగా క్షీణించాయో చూపిస్తోంది.ఒకప్పుడు "మాతృ దేవో భవ... పితృ దేవో భవ" అని గర్వంగా చెప్పుకున్న మన సంస్కృతి... నేడు ఆ మాటల్ని మరిచిపోయి, ఆస్తి కోసం, బాధ్యతల భయంతో, అనారోగ్య భారం మోయలేక... కన్న తల్లిదండ్రులనే భారంగా భావించే స్థితికి చేరింది. ఉమ్మడి జిల్లాలో వెలుగుచూస్తున్న ఘటనలు హృదయ విదారకాలు. పెన్షన్ డబ్బుల కోసం తల్లిని హత్య చేయడం నుంచి...ఇంటి నుంచి గెంటివేయడం వరకు...ఆఖరికి ఆత్మహత్యల దాకా వెళ్లే ఘటనలు మనసును కలిచివేస్తున్నాయి. ఒక వృద్ధురాలు తన మంచాన్నే చితిగా భావించి సజీవ దహనం చేసుకోవడం ... మరో వృద్ధుడు తన కొడుకు చేతిలో బస్ స్టాండ్‌లో విడిచిపెట్టబడడం... ఇవి కేవలం వార్తలు కావు,ఇవి మన మన స్సాక్షిని ప్రశ్నించే సంఘటనలు."పిల్లలు ఉన్నా, మనకు ఆశ్రయం లేదు"అనే వేదనతో జీవితంమీద విరక్తి చెందుతున్న వృద్ధుల బాధను మాటల్లో చెప్పలేం.ఈ పరిస్థితుల్లో వృద్ధుల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వృద్ధుల సంక్షేమ చట్టం-2007 ఒక రక్షణ కవచంలా కనిపించినా...అమలులో మాత్రం అనుకున్న ఫలితాలు ఇవ్వడం లేదు.

అదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ చట్టం-2026 ఆశాజనకంగా ఉంది. వేతనాల నుంచి నేరుగా తల్లిదండ్రుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధానం ఒక మంచి ముందడుగు. కానీ చట్టం కఠినంగా అమలైతేనే ఫలితం ఉంటుంది.సర్వేలు చెబుతున్న వాస్తవాలు ఇంకా ఆందోళనకరంగా ఉన్నాయి.ఆస్తుల కోసం 35%, పోషణ కోసం 30%,వైద్య అవసరాల కోసం 25%వృద్ధులపై వేధింపులు జరుగుతు న్నాయి.ఇవి కేవలం శాతం గణాంకాలు కాదు... ప్రతి సంఖ్య వెనుక ఒక కన్నీటి కథ ఉంది.ఇలాంటి సమయంలో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ వంటి సంస్థలు ఆశ్రయం కల్పిస్తూ, కౌన్సిలింగ్ ద్వారా సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నించడం అభినందనీయం. కానీ ఇది సమాజం మొత్తం బాధ్యతగా మారాలి.కుటుంబాలు,బంధాలు, మానవత్వం---ఇవన్నీ కలిసి వృద్ధులకు భరోసా ఇవ్వాలి.

**చట్టాలు ఉండటం సరిపోదు... అవి "చుట్టం" కావాలి.**

అంటే ప్రతి ఇంట్లో,ప్రతి మనసులో ఆ చట్టం జీవించాలి.వృద్ధులు మనకు భారంగా కాదు.వారు మన బలమైన వేర్లు.వారిని గౌరవించడం మన బాధ్యత మాత్రమే కాదు.మన సంస్కృతికి గౌరవం.ఈ రోజు వృద్ధుల్ని నిర్లక్ష్యం చేసే వారు...రేపు అదే పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తుంచు కోవాలి.మనసులో ప్రేమ, చేతిలో ఆదరణ,జీవితంలో గౌరవం..ఇవే వృద్ధులకు కావలసిన నిజమైన "పోషణ చట్టం".

**"చట్టాలు ఉన్నా... అమలు కఠినంగా లేకపోతే వృద్ధులకు న్యాయం కష్టమే"**

**-హరి అశోక్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి & జిల్లా అధ్యక్షులు, సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్, జగిత్యాల**

"జిల్లాలో ప్రతి రోజు మాకు వచ్చే ఫిర్యాదులు ఒకటే చెబుతున్నాయి.వృద్ధ తల్లిదండ్రులు తమ కన్న పిల్లల చేతిలోనే నిరాధరణకు గురవుతున్నారు. మా అసోసియేషన్ నిర్వహించిన సర్వే ప్రకారం వృద్ధులపై వేధింపుల్లో.. 35 శాతం ఆస్తుల కోసం,30శాతం పోషణ కోసం,25శాతం వైద్య అవసరాల కోసం,10శాతం ఇతర కారణాలతో జరుగుతున్నాయి.ఇవి కేవలం గణాంకా లు కావు...ప్రతి శాతం వెనుక ఒక కుటుంబం, ఒక కన్నీటి కథ ఉంది.గత ఏడాది మాత్రమే జగిత్యాల జిల్లాలో 66 కేసులు, సిరిసిల్లలో 36, కరీంనగర్‌లో 48,పెద్దపల్లిలో 32 కేసులు నమోదయ్యాయి.వీటిలో కొంతమంది వృద్ధులకు న్యాయం కల్పించినా,ఇంకా చాలా కేసులు విచారణలోనే ఉన్నాయి .కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'వృద్ధుల రక్షణ, పోషణ చట్టం-2007' ఉన్నా... అమలు స్థాయిలో లోపాల వల్ల వృద్ధులు ఇంకా ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'తల్లిదండ్రుల పోషణ చట్టం-2026' ఒక మంచి ముందడుగు. కానీ చట్టాలు కేవలం పుస్తకాలలో ఉండకూడదు... అవి ప్రజల జీవితాల్లో కనిపించాలి. ట్రిబ్యునల్ తీర్పులను బేఖాతరు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పోలీస్ వ్యవస్థ కూడా వెంటనే స్పందించాలి.మా అసోసియేషన్ తరపున ఒకే అభ్యర్థన.వృద్ధుల సమస్యలను కేవలం కుటుంబ సమస్యలుగా కాకుండా, సామాజిక బాధ్యతగా చూడాలి.తల్లిదండ్రులను గౌరవించడం మన సంస్కృతి... ఆ సంస్కృతిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత."



# బెదిరింపులకు తలొగ్గం..సమ్మె విరమించం

**-9 రోజు కొనసాగుతున్న అర్టిజన్, అన్మాన్ ల సమ్మె**

**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 16 :** బెదిరింపులకు తల్లొగ్గి సమ్మె విరమించ బోమనీ అర్టిజన్, అన్మాన్ కార్మికులు అన్నారు.జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ పరిదిలోని అర్టిజన్,అన్మాన్ విద్యుత్‌కార్మికుల ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా తొమ్మిద వరోజు విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు అన్‌మ్యాన్ కార్మికులు బిల్‌కలెక్టర్ కార్మికులు సంయుక్తంగా వారి సమస్య లను పరిష్కరించాలని ఎంప్లాయిస్



జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు సమ్మెలో పాల్గొన్న అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి రూల్స్ అమలు చేయాలని విద్యార్హత ఆధారంగా కన్వర్షన్ చేయాలని అన్యానుడు కార్మికులను ఆర్టిజన్ కార్మికులుగా గుర్తించి సంస్థ లో విలీనం చేసుకోవాలని స్టార్ట్ బిల్డర్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని 2026 పి ఆర్ సి ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు మా న్యాయ బద్ధమైన కోరిక నెరవేర్చే వరకు ఈ సమ్మె ఇలాగే కొనసాగుతుందని,బెదిరింపు లకు బయపడమన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఉధృతం చేస్తామని వారి పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా చైర్మన్ బాబు యాదవ్, జిల్లాకో చైర్మన్ కాశెట్టి రాంబాబు, జిల్లా కన్వీనర్, దమ్మ రవీందర్ రెడ్డి, జిల్లా ట్రెజరర్ కోడూరు శ్రీధర్,, డివిజన్ చైర్మన్,సామల కోటేశ్వర్ , డివిజన్, కో చైర్మన్ పిట్టల మహేష్, కో కన్వీనర్, పాలడుగు రాజేందర్ , అడ్వైజర్, పరమేశ్వర్, పాలడుగు రాజేందర్, మీడియా ఇంచార్జ్ విష్ణు, నాగార్జున, ఆర్గనైజర్ శరణ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిలో జగ్గాసాగర్ అగ్రస్థానం

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్16 :** మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధిహామీ పథకం లో భాగంగా రోజు వారీగా కూలీలకు పని కల్పించడంలో భాగంగా తెలంగాణ



రాష్ట్రంలోని 12760 గ్రామ పంచాయితీ లలో మండలంలోని జగ్గసాగర్ గ్రామం 36వ స్థానంలో రాగ ఈ మేరకు జిల్లా స్థాయిలో 2వ అగ్రస్థానంగా నిల్చింది. ఈ మేరకు గురువారం సంబంధిత అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ కోరం వినోద్ ను ఎంపీడీఓ మహేశ్వర్ శాలువాతో సత్కరించి అభినందించారు. అలాగే రూ 1000 నగదు ప్రోత్సాహం అందజేశారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణ తప్పనిసరిగా పాటించాలి

**-ఇబ్రహింపట్నం ఎస్ ఐ నవిన్‌కుమార్**



**చురకలు ప్రతినిధి,ఇబ్రహింపట్నం , ఏప్రిల్ 16 :** రోడ్డు ప్రమాదాల నియంత్రణ తప్పనిసరిగా పాటించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎస్ ఐ నవిన్ కుమార్ అన్నారు. గురువారం ఇబ్రహింపట్నం ఎస్ ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం,వాహనదారుల రక్షణ కోసం సుచనలు పాటించాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో 2026 సంవత్సరం మొదటి ఇప్పటివరకు 6 రోడ్డు ప్రమాదాలు జరగగా ఒకరు మరణం,6 గురికి తీవ్ర గాయాలు,మరియు 10 మందికి సాధారణ గాయాలు అఇనట్లు పెర్కోన్నారు.వాహనాలను అతివేగంగా డ్రైవింగ్ చేయరాదని,వాహనాలను డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండవలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడపరాదన్నారు. రాంగ్ రూట్ లో వాహనాలను డ్రైవింగ్ చేయరాదు,ఇతరులకు ఇబ్బంది కలిగించరాదని,మైనర్ల కు వాహనాలు ఇవ్వరాదని,వాహనాలను డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించవలెనని,కారు డ్రైవింగ్ చేసే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవలెనని,ద్విచక్రవాహనంలపై ఇద్దరి కన్నా ఎక్కువ ప్రయాణించరాదని,అన్ని వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ కలిగి ఉండవలెనని ఇబ్రహింపట్నం ఎస్ ఐ పెర్కోన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు



**చురకలు ప్రతినిధి,ఇబ్రహింపట్నం ,ఏప్రిల్ 16 :** ప్రజలు, ఆటో డ్రైవర్లు ప్రయాణాల సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి క్షేమంగా గమ్యస్థానానికి చేరాలని ఇబ్రహింపట్నం ఎస్ ఐ నవిన్ కుమార్ అన్నారు. గురువారం మండలకేంద్రం లోని పోలీస్ స్టేషన్ ఆవరణలో యువత,ఆటో డ్రైవర్, ప్రజాప్రతినిధులకు "అరైవ్ ఎ లైవ్" రోడ్డు ప్రయాణ భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్,వాహనాల చోదకులకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు వినియోగించాలని సూచించారు.పరిమితికి మించి ఓవర్ లోడు ప్రయాణం చేయకూడదని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల దీనస్థితిని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించలన్నారు.అనంతరం ఆరోగ్య కేంద్రం లో ఆటో డ్రైవర్లకు ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య పరిక్షలు డాక్టర్ వనజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ వికటించి మహిళ మృతి..?

**-మహిళ ప్రాణానికి రూ.10లక్షలు విలువ కట్టిన ఆస్పత్రి యాజమాన్యం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 16 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ వికటించి బీర పూర్ మండలంలోని కందెనకుంట గ్రామానికి చెందిన బద్ది చిన్నక్క (42) అనే మహిళ మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వారం క్రితం కడుపునొప్పితో బద్ది చిన్నక్క ఆస్పత్రిలో చేరగా, గర్భసంచి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. బుధవారం సాయంత్రంలో ఆస్పత్రిలో చిన్నక్కకు వైద్యులు ఆపరేషన్ చేయగా, అది వికటించి గురువారం ఉదయం చిన్నక్క మృతి చెందిందని తెలిపారు. దీంతో చిన్నక్క కుటుంబసభ్యులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగగా, బాధిత కుటుంబానికి ఆస్పత్రి రూ.10లక్షల చెక్కు ఇచ్చినట్లు సమాచారం. మహిళ ప్రాణానికి రూ.10లక్షలు విలువ కట్టిన, ఆపరేషన్ వికటించడానికి బాధ్యులపై ఆస్పత్రి యాజమాన్యంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# జగిత్యాల జనగర్జనను జయప్రదం చేయాలి

**-రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్**



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 16 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 20న నిర్వహించే మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ జగిత్యాల జనగర్జనను జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్ అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలోని వర్తక సంఘంలో బిఆర్ఎస్ ముఖ్య నేతలు,జీవన్ రెడ్డి అభిమానులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని దిశా నిర్దేశం చేశారు.లక్ష మందితో జరగ బోయే ఈ సభ ద్వారా ఉత్తర తెలంగాణ లో పార్టీని జగిత్యాల నుండే జైత్రయాత్ర ను ప్రారంభించాలని మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.రాయికల్ పట్టణంలో 12 వార్డుల్లో ఇన్చార్జిలను ఏర్పాటుచేసి జన సమీకరణకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి కెసిఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరిక,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం, కేసీఆర్ సమక్షంలో భారీ చేరికలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలిగేటి అనిల్,తురగ శ్రీధర్ రెడ్డి,మ్యాకల రమేష్,కొయ్యేడి మహిపాల్,రాకేష్ నాయక్,మారంపల్లి సాయికుమార్,మహేందర్,దాసరి గంగాధర్,ఏనుగందుల లింగం గౌడ్,బత్తిని భూమయ్య,షాకీర్,మొభిన్, శ్రీకాంత్,దిలీప్,కడకుంట్ల నరేష్, బొంగుని భూమా గౌడ్,కట్ల నర్సయ్య, రామచంద్రం,విక్రమ్,వంశీ,తిరుపతి,రమేష్,నరేష్, షంషిర్,నవీన్,భూమయ్య, గణేష్,రమణ,రాజారెడ్డి,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల ప్రధాన బాధ్యత

**-"అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 16 :** జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నాలుగవ రోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వాహన డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై కూడా దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు, ఎలా జరుగుతాయో ముందుగా ఊహించలేమని, కాబట్టి నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం మరియు చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు ,దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ, బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించారు. అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి, చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు.



# ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహణ



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఏప్రిల్ 16 :** కోరుట్ల మండల ఐలాపూర్‌లోని ఫంక్షన్ హాల్‌లోఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి హాజరయ్యారు.కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ చైతన్య,ఎంఈఓ నరేశం,వ్యవసాయ అధికారి నాగమణి, ఎంపీవో రాజశేఖర్,ఎస్ఐ చిరంజీవి, ఏపీఎం సమత, ఏపీవో మమత, ఏఈ (పీఆర్) సుచరిత్,ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధికతో పాటు పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలను ప్రజలకు తెలియజేశారు. అలాగే త్వరలో ప్రవేశపెట్టనున్న కొత్త పథకాల గురించి కూడా వివరించారు .విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి భద్రత కల్పించేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవితం బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు.అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ స్థాయికి విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. వికలాంగ విద్యార్థుల కోసం రవాణా సౌకర్యంగా ప్రత్యేక మోటారు వాహనాలను అందించనున్నట్లు తెలిపారు.రైతుల అభివృద్ధి కోసం పంటల విభిన్నీకరణతో పాటు సహజ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ పథకాల అమలుతో మండల ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు ఏర్పడి, అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 16 :** అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారిందని మాజీ కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్కు లేఖ రాస్తూ, జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా నుండి టవర్, టవర్ నుండి గంజ్ చౌరస్తా, పార్క్ ప్రక్కసంధులో రహదారులు అధ్వానంగా తయారై నిత్యం వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. 25 ఏళ్ల క్రితం నిర్మించిన రహదారులు పాడై గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమదాలకు గురవుతున్నారని, జిల్లా కలెక్టర్ స్పందించి నూతన రహదారులు వేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు రాసిన లేఖలో ఆమె పేర్కొన్నారు.

## ప్రజాపాలనతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 16 :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధిపతంలో ఉన్నాయని ఆర్డిఓ నర్సింహా రావు అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యచరణలో భాగంగా మండలలోని వీఆర్ఎం గార్డెన్స్‌లో మండల అధికారులు,సర్పంచ్‌లు,కార్యదర్శులతో మండలస్థాయి సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరిట ప్రభుత్వం 99రోజుల ప్రత్యేక కార్యక్రమన్ని ప్రతిష్టత్మాకంగా రూపొందించి అమలు చేస్తుందని ప్రస్తుత పథకాలు గురించి కార్యక్రమాల గురుంచి వివరించారు.ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మండలంలో చెప్పటిన కార్యక్రమలను వివరించారు . ఈకార్యక్రమంలోతహసీల్దార్ నీత,మండల వైద్య అధికారి అంజిత్ రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ దీపిక,ఎంఈఓ కనకతార,వివిధ శాఖల అధికారులు మండలం సర్పంచ్,వార్డు మెంబెర్స్,మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్షేమంగా మీ గమ్యస్థానానికి చేరండి

**-రాయికల్ ఎస్ఐ సుధీర్ రావు**



**చురకలు విలేకరి,రాయికల్,ఏప్రిల్ 16 :** ప్రజలు,ఆటో డ్రైవర్లు ప్రయాణాల సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి క్షేమంగా గమ్యస్థానానికి చేరాలని ఎస్సై సుధీర్ రావు అన్నారు.గురువారం రాయికల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో యువత,ఆటో డ్రైవర్, ప్రజాప్రతినిధులకు "అరైవ్ ఎలైవ్" రోడ్డు ప్రయాణ భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్,వాహనాల చోదకులకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని,సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని,తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,సీటు బెల్టు వినియోగించాలని సూచించారు.పరిమితికి మించి ఓవర్ లోడు ప్రయాణం చేయకూడదని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల దీనస్థితిని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉందని పోలీసులు పిలుపునిచ్చారు. అనంతరం ఆటో డ్రైవర్లకు ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్, తాహసిల్దార్ నాగార్జున,ఎంపీడీవో చిరంజీవి,కౌన్సిలర్ రాకేష్,నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి,మచ్చ శేఖర్,బాపురపు రాజీవ్,సాయి,ఏఎస్ఐ సైఫోద్దీన్,పోలీస్ సిబ్బంది,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల ప్రభుత్వ విజయాలను వివరించిన అధికారులు

## -తెలంగాణ రాష్ట్ర గీతంతో సభ ప్రారంభం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 16 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివిధ శాఖలు సాధించిన విజయాలను మండలస్థాయి అధికారులు వివరించారు .ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని నేవూరి లక్ష్మీ మల్లారెడ్డి ఏసీ ఫంక్షన్‌హాల్ లో గురువారం ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ అఫ్జల్ బేగం అధ్యక్షతన జరిగింది. మొదట సభను తెలంగాణ రాష్ట్ర గీతం తో ప్రారంభించారు.తర్వాత స్పెషల్ ఆఫీసర్ అఫ్జల్‌బేగం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని సభలో చదివి వినిపించారు.రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డిపేటఎస్సైరాహుల్ రెడ్డి సభలో అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అఫ్జల్ బేగం మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లేలా తెలంగాణ ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత,ప్రభుత్వ కార్యాల యాల్లో ఫైళ్ల పరిష్కారం చేపట్టారన్నారు. పంటల మార్పిడి పద్ధతిని రైతులు పాటించి అధిక ఆదాయాలను పొందాలి.రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైతాంగం పంట మార్పిడి పద్ధతిని అవలంబించి అధిక లాభాలను పొందాలని ఆమె పిలుపునిచ్చారు.వరి పంటలో సన్నాళ్లనే పండించాలని మక్కా జొన్న సన్ఫవర్ వేరుశనగ పెసర భబ్బర చిరుధాన్యాల పంటలను ఫామ్ ఆయిల్ తోటలను పెంచాలని ఆమె కోరారు, గతంలో పేదలు తినే అంబలి మక్కా జొన్న ఘట్కలను నేడు రెస్టారెంట్లలో పెద్దపెద్ద ఏసి హోటళ్లలో తినే రోజులు వచ్చినాయని ఆమేగుర్తు చేశారు.సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ మండలంలో ఎంతోమంది ఇల్లు లేని నిరుపేదలు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకొని ఎంతో సంబరం గా గృహప్రవేశాలు చేసుకుంటున్నారని వాళ్ళ ముఖాలలో ఆనందం సంతోషం వ్యక్తం అవుతుంది అంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి నిదర్శనం అన్నారు.మండలంలో కొందరు ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించు కోకపోవడం వల్ల వాటిని అధికారులు క్యాన్సల్ చేశారని వాటినిఅదే గ్రామానికి మళ్లీ మంజూరు చేయడం జరిగుతుందని వాటిని త్వరితగతిన లబ్ధిదారులు పూర్తిచేసుకుని గృహ ప్రవేశాలు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ చిన్న భిన్నంగా ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి సర్కార్ ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలను చేపడుతుందని అటువంటి ప్రభుత్వానికి ప్రజలు ఆశీ ర్వదించి అండగా ఉండాలని అల్మాస్ పురం సర్పంచ్ వెంకట్ రెడ్డి హరిదాస్ నగర్ సర్పంచ్ సిరం నాగరాజు యాదవ్‌లు కోరారు.తిమ్మాపురం సర్పంచ్ అందె సుభాష్ ధూమాల సర్పంచ్ శరవిందు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్పంచులు గెలిచిన చోట ప్రభుత్వ నిధులు ఇస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు గెలిచిన చోట నిధులు ఇవ్వటం లేదని పక్షపాతంతో వ్యవహరి స్తున్నారని ప్రజాపాలన ప్రభుత్వంలో అలా జరగకూడదని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ షేక్ సబేరా బేగం తహసిల్దార్ సుజాత ఎంపీడీవో సత్తయ్య మండలస్థాయి అధికారులు సర్పంచులు ఎలగందుల నరసింహులు కొండ రమేష్ గౌడు బాలరాజు నర్సాగౌడ్ అజ్మీర తిరుపతి గౌడ్ ఇల్లందుల గీతాంజలి మాదాజీ మాదాసు స్రవంతి వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు ఆయా గ్రామాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం నేవూరి లక్ష్మి మల్లారెడ్డి ఏసి ఫంక్షన్ హాల్‌లో వివిధ శాఖల అధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయగా సభలో పాల్గొన్న వారందరూ తిలకించారు.స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని సభలో ప్రదర్శించడంలో విఫలమయ్యారు.



# వసతి గృహాల్లో ప్రవేశాలు పెంచాలి



## -జిల్లా షెడ్యూల్డ్ కులాల అబివృద్ధి అధికారి మండల రవీందర్

**చురకలు ప్రతినిధి,మంథని,ఏప్రిల్ 16 :** రాబోయే విద్యా సంవత్సరంలో అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో అడ్మిషన్లు పెంచాలని వసతి గృహ సంక్షేమ అధికారులను జిల్లా షెడ్యూల్డ్ కులాల అబివృద్ధి అధికారి మండల రవీందర్ ఆదేశించారు. గురువారం మంథని పట్టణంలోని సమీకృత ఎస్సి బాయ్స్ హాస్టల్,ఎస్సీ ప్రీ మెట్రిక్ బాలిక వసతి గృహంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులతో ముచ్చటించి రోజువారీ మెను అమలు,కాస్మోటిక్ బిల్లులు, బెడ్‌షీట్, నోట్‌బుక్స్,అన్నీ వస్తువులు అందుతున్నాయా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అన్నీ వస్తువులు అందుతున్నాయని పిల్లలు చెప్పడం జరిగింది.హాస్టల్‌కు సంబందించిన మెస్,కిచెన్,పారిశుధ్యం,రికార్డులు అన్నింటిని తనిఖీ చేశారు. రాబోయే వేసవికాల సెలవుల్లో ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వేసవి కాల శిక్షణ తరగతుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.ఆయన వెంట హాస్టల్ సంక్షేమ అధికారి ప్రశాంత్, జీవన్ ప్రసాద్,రమ్య,హాస్టల్ సిబ్బంది ఉన్నారు.



## విద్యార్థినిని సన్మానించిన

# కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 16 :** ఇటీవలవెలువడిన ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో రాష్ట్ర స్థాయిమార్కులు సాధించిన ఎల్లారెడ్డిపేటకు చెందిన మాజీ ఉప సర్పంచ్ ఒగ్గు రజిత యాదవ్ కూతురు ఒగ్గు శ్రీనిధి యాదవ్ కరీంనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో బైపిసి విభాగంలో 984/1000 మార్కు లు సాధించగా ఆమెను ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో నీట్ విభాగంలో ఎంబిబిఎస్ సాధించాలని కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీనిధి యాదవ్ తల్లిదండ్రులను కాంగ్రెస్ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సాబేర బేగం, గౌస్ భాయ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట లక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారి బాల్రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిన్ని బాబు, దుమాల మాజీ సర్పంచ్ తేజ శ్రీనివాస్, అగ్రహారం సర్పంచ్ మామిండ్ల కిషన్, వంగ శ్రీకాంత్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ బింగి మల్లేశం, పుల్లయ్య గారి తిరుపతిగౌడ్ పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు,

# మంత్రి శ్రీధర్ బాబుకు రుణపడి ఉంటా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 16 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు రుణపడి ఉంటా అని కమాన్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ శ్రీ ఆదివార స్వామి దేవాలయ పాలక డైరెక్టర్‌గా నియమితులైన పిల్లి రాజు అన్నారు.శ్రీధర్‌బాబు మరియు శీను బాబులు తమను గుర్తించి ఆధ్యాత్మిక మైన శ్రీ ఆది వరహాస్వామి డైరెక్టర్‌గా తనను నియమించడం పూర్తి స్థాయిలో వారికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు.తనను గుర్తించి తన పేరును దేవాదాయ శాఖకు పంపించి నన్ను డైరెక్టర్గా నియమితులు చేసినందుకు వారికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు. వరాల దేవుడు శ్రీ ఆదివారా స్వామికి సేవలు చేయడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. ఇటువంటి భాగ్యం కలిగినందుకు నాకు చాలా ఆనందంగా ఉందని పిల్లి రాజు పేర్కొన్నారు. తన నియమకానికి సహకరించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్లకు ధన్యవాదాలు అని పేర్కొన్నారు. తన నియామకం పట్ల మాజీ ఎంపీటీసీ పిల్లి శేఖర్, గుండారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్,పిడుగు భీమలింగు,పిట్టల తిరుపతి, చెప్పాల సమ్మయ్య, పిట్టల శంకర్, మబ్బు సదయ్య, పిల్లి మల్లయ్య, పిల్లి ఓదెలు, పిట్టల సదయ్య, పిల్లి శంకర్ హర్షం వ్యక్తం చేశారు.

# భవిష్యత్తు నిర్ణయించేది చదువే

## -ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పెండ్యాల శ్రీనిధిని సన్మానించిన నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని),ఏప్రిల్ 16 :** క్రమ శిక్షణతో కూడిన ఉన్నత చదువులు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తాయని ప్రముఖ న్యాయవాది, మంథని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి రఘోత్తం రెడ్డి అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్ చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచి 975 మార్కులు సాధించిన పెండ్యాల శ్రీనిధిని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి గోటికార్ కిషన్ జీ,మంథని బార్‌అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కే రఘోత్తం రెడ్డిలు గురువారం శ్రీనిధి ఇంటికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివి శ్రీనిధి ఉన్నత మార్కులు సాధించడం గొప్ప విషయమన్నారు. గతంలో విద్య కొందరికే అనేది ఉండేదని, ఇప్పుడు మాత్రం అందరికీ అందుబాటులో ఉందని,ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని రాణించాలన్నారు.శ్రీనిధి సాంకేతిక విద్యలో రాణించి సివిల్ సర్వెంట్ కావాలని దీవించారు.

# డబ్బా గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు



**చురకలు ప్రతినిధి, ఇబ్రహీంపట్నం ,ఏప్రిల్ 16 :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని డబ్బ గ్రామంలో గురువారం గాంధీ విగ్రహం దగ్గర మరియు గ్రామ పంచాయతీ వద్ద చలివేంద్రం లను డబ్బా విడిసి అధ్యక్షులు సంజీవ్ , పుప్పాల గజేందర్ చేతుల మీదుగా ప్రారంభం చేశారు.ఈకార్యక్రమానికి నిర్వహించిన డబ్బా ఉప సర్పంచ్ రాపెల్లి మహేష్ వార్డు సభ్యులు బైండ్ల విశాల్ బత్తిని మనోజ్, మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్,మాజీ ఎంపీటీసీ శాంతి జీవన్,యూత్ సభ్యులు , గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతుకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

**-నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**-షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుల బృందం**



**చురకలు విలేఖరి చిగురుమామిడి ఏప్రిల్ 16 :** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చేతికొచ్చిన మొక్క జొన్న పంట షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయిందని బాధిత రైతు బొల్లి లింగయ్యకు లక్ష రూపాయల తక్షణ నష్టపరిహారం అందజేసి,విద్యుత్ అధికారులపై కఠినచర్యలు తీసుకోవాల ని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో బుధవారం కాలిపోయిన మొక్కజొన్న పంటను బిఆర్ఎస్ పార్టీ నాయకుల బృందం బాధిత రైతులతో కలిసి ప్రమాదం జరిగిన తీరును గురువారం పరిశీలించారు.ఎన్నో కష్టాలు పడితే పంట చేతికి వచ్చిందని సంబర పడేలోపే ఇలా 30గుంటల్లో పంట షార్ట్ సర్క్యూట్ జరిగి పంట కాలిపోవడం చాలా బాధాకరమని బాధిత రైతు లచ్చవ్వ సంపత్ లను ఓదార్చారు.లూజు వైర్లతో ప్రమాదం జరుగుతుందని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడం ,రైతుల సమస్యపై నిర్లక్ష్యంగా వ్యవ హరించడం దారుణమన్నారు.వెంటనే సంబంధిత అధికారులు కాలిపోయిన పంటను పరిశీలించితక్షణ నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ చిగురుమామిడి మండల రైతంగంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తు న్నారని,అత్యధిక ఓట్ల మెజారిటీ ఇచ్చి గెలిపిస్తే ఇక్కడి ప్రజలను పట్టించు కోకపోవడం బాధాకరమన్నారు. సాగునీరు అందక 100ఎకరాల్లో వరి పంటలు ఎండిపోతే కనీసం రైతులను పట్టించుకునే పరిస్థితి లేదని,ఈ ప్రాంత ప్రజలకు మంచి బుద్ధి చెబుతున్నారని మంత్రి తీరుపై మండిపడ్డారు.మంత్రి వెంటనే స్పందించి బాధిత రైతును ఆదుకునేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామశాఖ అధ్యక్షుడు పిల్లి వేణు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అనుమల్ల సత్యనారాయణ,మాజీమండల కో ఆప్షన్ మక్బుల్ పాషా,కూతురు శరభందర్ రెడ్డి,దోనపాటి కృష్ణారెడ్డి,దామ శ్రీనివాస్, ఎడెల్లి సంపత్,వార్డ్ సభ్యుడు ఆగయ్య, పిల్లి యాదగిరి,కూతురు వెంకట్ రెడ్డి, కాంటారెడ్డి తిరుపతిరెడ్డి,మెడవేని బుచ్చయ్య, తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక

**-మండల సమావేశంలో అభివృద్ధి పనులు**
**-వెల్లడించిన అధికారులు**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 16 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లో గురువారం ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక సమావేశం నిర్వహిం చారు.గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమ నిర్వాహన ముఖ్య ఉద్దేశమని వెల్గటూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేష్ కుమార్ స్పష్టం చేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యచరణలో భాగంగా వెల్గటూర్ మండలస్థాయి సమావేశం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. 99 రోజుల పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన పలు అభివృద్ధి పనులపై సమావేశంలో చర్చించి ఆమోదించారు.వెల్గటూర్ మండలంలో ఇప్పటి వరకు 4,597 మంది చేయూత పెన్షన్ లబ్ధిదారుల కు 1కోటి3లక్షల 91వేయి552 రూపాయ లు పంపిణీ చేయడం జరుగుతుందని, 375 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు రూ.18కోట్ల 75లక్షలు బ్యాంక్ ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు, ఇప్పటి వరకు 405 కల్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ లబ్ధిదారులకు రూ.4కోట్ల 69లక్షల89 వేల రూపాయలు అందించడం జరిగిందని2,446 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరుచేసినట్లు, తహశీల్దార్ ఆర్ శేఖర్ తెలిపారు.ఏవో సాయి కిరణ్ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా3,868 మంది రైతులకు రూ.27 కోట్ల 32లక్షల 98 వేల 330 రూపాయలు రైతు భరోసా అందించా మని,52 మంది లబ్ధిదారులకు రూ.2 కోట్ల60లక్షల రైతుభీమా అందించామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 7కోట్ల 22 లక్షల 59వేల మంది మహా లక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం చేసారని వారి ప్రయాణం కోసంరాష్ట్రప్రభుత్వం ఇప్పటి వరకు రూ.13 కోట్ల 40 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఏ ఈ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు గృహ జ్యోతి ద్వారా 5,611 మంది లబ్ధిదారులకు రూ.16 లక్షల 28వేల 442 రూపాయల సబ్సిడీ వర్తింపజేసినట్లు తెలిపారు. 5,441 మంది గ్యాస్ లబ్ధిదారులకు రూ.27 లక్షల 20వేల ఐదువందల సబ్సిడీ పొందారని తెలిపారు.అలాగే మండలం లోనిమహిళా సంఘాల ద్వారా 486 గ్రూపులకు గాను రూ. 32 కోట్ల 65 లక్షల బ్యాంక్ లింకేజీ ద్వారావడ్డీలేని రుణాలు పొందారని అలాగే ఇందిరా మహిళాశక్తి ద్వారా 6,167మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 2026, 27 విద్యా సంవత్సరం పథకం కింద పాఠశాల ల్లోచదువుతున్న విద్యార్థులకు ఉచిత పోషకాహార అల్పాహారం కింద 72లక్షల వరకు బడ్జెట్ కేటాయించిందని మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ తెలిపారు.అలాగే పోలీస్ శాఖ ఆధ్వర్యం లో రోడ్డు ప్రమాదలపై ఎల్ఈడి స్క్రీన్ పై పలు విడియోల ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరేష్ కుమార్,తహసీల్దార్ ఆర్ శేఖర్, మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ ,మండల వ్యవసాయశాఖ అధికారి సాయి కిరణ్,ప్రాథమిక వైద్యాధి కారి తేజ శ్రీ,పశు వైద్యధి కారి శ్రీ ప్రియా, ఏపీఓ అనిల్,ఏ ఈ శ్రీనివాస్, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు కూస లక్ష్మణ్, ఉప సర్పంచ్ లఫోరమ్ అధ్యక్షుడు గంధ్ర ప్రతాప్ రావు,మార్కెట్ కమిటీ ఇంచార్జి చైర్మన్ గోళ్ళ తిరుపతి, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,ఫారెస్ట్ అధికారిని, ఉద్యాన వన శాఖ అధికారి వంశీకృష్ణ,గ్రామాల సర్పంచ్లు,ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు,అంగన్వాడీ టీచర్లు, మహిళ సంఘాల సిఏ లు,ఆశా వర్కర్లు, ఆయా శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిన్నయ్య పెద్దయ్య విగ్రహ ప్రతిష్టాపన



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 16 :** ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో చిన్నయ్య పెద్దయ్య విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు.విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో పెరిక కులస్తుల ఆరాధ్య దైవమైన చిన్నయ్య-పెద్దయ్య విగ్రహ ప్రతిష్టాపనలో ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పాల్గొని పూజలు నిర్వహించిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ మరియు మచ్చుపేట గ్రామ సర్పంచ్ చిలువేరు జ్యోతి లక్ష్మణ్ ముత్తారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ , సీతంపేట సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదయ్య. మచ్చుపేటఉప సర్పంచ్ దొంతుల రాకేష్, జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాళ్లపల్లి కుమారస్వామి వార్డు సభ్యులు కలవైన దేవరాజ్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోవిందుల ఆనంద్, దుండే రాజేందర్, గొర్ల వెంకన్న గొర్ల కొమరయ్య, అలిశెట్టి రాంబాబు, గొర్ల వెంకటేష్, మరియు పెరికకుల సంఘ పెద్దలు పాల్గొని పూజలు నిర్వహించి ఆ భగవంతుని కృపాకటాక్షాలు ఎల్లవేళలా ప్రజలకు కలగజేయాలని ప్రార్థనలు చేయడం జరిగింది.

# ముగిసిన యోగా శిక్షణ తరగతులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 16 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గత పది రోజుల నుండి యోగా శిక్షకులు నిర్వహిస్తున్న యోగా శిక్షణ తరగతులను గురువారం ముగిశాయి.గత పది రోజుల నుండి గ్రామంలోని శివాలయం కాలక్షేపమంటపం లో ఉదయం గ్రామస్తులకు దుంపేన రమేష్ యోగా చేయడం వలన కలిగే లాభాలను వివరిస్తూ యోగా నేర్పించారు.గ్రామస్తులు శ్రద్ధగా యోగా ఆసనాలు వేసే పద్ధతిని నేర్చుకున్నారు.యోగా శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సబేరా బేగంలు గ్రామస్తులతో కలిసి యోగా శిక్షకులు దుంపేన రమేష్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు మంతుర్తి దివ్యభారతి , అంబటి పద్మ, ఎస్కే సమాద్, నాయకులు షేక్ గౌస్, సిరిపురం మహేందర్, దొమ్మాటి రాజు, జెల్ల రవి, గణేష్ తదితరు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**చురకలు విలేకరి,ధర్మపురి,ఏప్రిల్ 16 :** నేరేళ్ల గ్రామంలో ఈ నెల 19తేదీ ఆదివారం జిల్లా పరిషత్ పాఠశాల వద్ద నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను నాగారం గ్రామంలో ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో హిందూ సమ్మేళనం కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.నేరేళ్ల, గోవిందుపల్లి, అక్షయిపల్లె, తుమ్మెనాల, నాగారం గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# వేసవిలో ఓవర్ లోడ్ తగ్గించేందుకు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు

**-జగిత్యాల విద్యుత్ శాఖ ఎస్ఈ సుదర్శనం**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 16 :** వేసవికాలంలో గ్రామాల్లో విద్యుత్ ఓవర్ లోడ్ ను తగ్గించేందుకు ప్రభుత్వ సహకారంతో గ్రామాల్లో నూతనంగా డిటిఆర్ ట్రాన్స్ఫార్మర్లు బిగిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ బొంకురు సుదర్శనం తెలిపారు.మండలం గురువారం ప్రభుత్వం ద్వారా మంజురైన 25 కేవి డిటిఆర్ లను ఆరేపల్లి గ్రామంలో 2 రాజారం గ్రామంలో నాలుగు మగ్గిడి గ్రామంలో 2 డి టి ఆర్ లు నూతనంగా బిగించి ప్రారంభించారు. ప్రభుత్వం గ్రామాల్లో విద్యుత్తులో తగ్గించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి పరిష్కారానికినిధులు వెచ్చిస్తుందని తెలిపారు.అదే విధంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటు న్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ గంగాధర్, ఏడిఏ జనార్ధన్, ఏఈ సాయినాథ్, లైన్ ఇన్స్పెక్టర్ నరేందర్,జైన సహకార సంఘం మాజీ చైర్మన్ సౌళ్ల నరేష్ సర్పంచ్ లు జెల్లా బుచ్చన్న, పత్తి లత ప్రభాకర్, గుగ్గిళ్ళ మధుకర్ ఉపసర్పంచులు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏసిటిఓలకు గెజిటెడ్ హోదా ప్రతులు అందజేత



**చురకలు విలేఖరి,కరీంనగర్, ఏప్రిల్ 16 :** వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న 537 ఏ సి టి ఓ లకు గజిటెడ్ హోదా కల్పిస్తూ జీవో ఎంఎస్ 79 ను జారీ చేసిన తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్‌రావు తెలంగాణ వాణిజ్య పన్నులశాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్‌కు గురువారం రోజు హైదరాబాద్ పట్టణంలో తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ కార్యాలయంలో జీవో ఎంఎస్ 79ను అందజేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లకు ఏ సి టి ఓ ప్రమోషన్లు వెంటనే కల్పించాలని , అలాగే ఈ శాఖలో జూనియర్ అసిస్టెంట్ మరియు సీనియర్ అసిస్టెంట్ల దాదాపు 8 సంవత్సరాలు గడిచినప్పటికీ వారికి బదిలీలు లేక ఆ యొక్క ఉద్యోగులు మానసికంగా కుమిలిపోతున్నారు చాలామంది అనారోగ్యాలకు గురి అయి హాస్పటల్లో ట్రీట్మెంట్ పొందుతున్నారు కావున వెంటనే వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు చొరవ తీసుకొని వెంటనే తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్య పనుల కార్యాలయాలలో పనిచేస్తున్న ఈ ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలని టిసిటిఎన్జీవోస్ సంఘం పక్షాన విజ్ఞప్తి చేస్తూ వాణిజ్య పన్నుల శాఖలో పని చేస్తున్న ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ ఉద్యోగులకు నాలుగు శాతం ప్రమోషన్లలో రిజర్వేషన్లను వెంటనే ఇవ్వాలని సర్వీస్ రూల్స్ నిబంధనను సవరించాలని వాణిజ్య పన్నులశాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు దృష్టికి తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు జి ప్రభాకర్ పి ప్రవీణ్ కుమార్ జి శ్రీనివాస్ ఎం విక్టర్ పాల్ మహమ్మద్ ముజీబ్ శ్రీనివాస్ గోపి హరికృష్ణ సాయి కృష్ణ సుదర్శన్ గౌడ్ మహమ్మద్ సలావుద్దీన్ కుదురత్ ఎంఎస్ మూర్తి మహమ్మద్ హబీబ్ మమత కృష్ణవేణి శ్రీవాణి రెహానా రాజేశ్వరరావు మహమ్మద అహమ్మద్ శర్మ శామీర్ జగదీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జమ్మికుంట, కమలాపూర్ ఆసుపత్రుల్లో డయాలిసిస్ సెంటర్లు

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఏప్రిల్ 16 :** హుజురాబాద్ నియోజక వర్గంలోని జమ్మికుంట, కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో దయాలసిస్ సెంటర్‌లను రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. గురువారం అయన విలేకరులతో మాట్లాడారు. జమ్మికుంట, కమలాపూర్ రోగులు, డయాబెటిక్ బాధితులు డయాలసిస్ చేసుకునేందుకు కేంద్రం అందుబాటులోలేక ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని అయన అన్నారు. ఈ విషయాన్ని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్ళగా అయన సానుకూలంగా స్పందించి దయాలసిస్ సెంటర్లు మంజూరు చేశారని వివరించారు. ఈ సందర్భంగా డయాలిసిస్ సెంటర్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు, జిల్లా మంత్రులు, ఇంచార్జి మంత్రులకు ప్రణవ్ కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు అందించే వైద్య, విద్య విషయంలో ముందుంటామని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 16 :** ఈనెల 20వ తేదీన జగిత్యాలలో జరుగబోయే భారీ బహిరంగసభకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న నేపథ్యంలో సభకు కరీంనగర్ నుండి భారీ ఎత్తున పార్టీ శ్రేణులు ప్రజలను తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసేందుకు నేడు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధ్యక్షతన నియోజవర్గ ముఖ్య నాయకులతో నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. నాయకులకు పలు సూచనలు సలహాలు ఇచ్చి దిశానిర్దేశం చేశారు. సభకు ఏ గ్రామం నుండి ఎంత మంది తరలివస్తున్నారు.. పట్టణం నుండి ఎంత మంది రానున్నారు. వారికోసం రవాణా బోజన సదుపాయాల నిర్వహణ ఏవిధంగా చేయాలనే విషయాలను కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ...తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జగిత్యాలకు రానున్న సందర్భంగా బారస కార్యకర్తలే కాకుండా ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలి రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు .జగిత్యాల సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట మాజీఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు,బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్,కార్పొరేటర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు మాజీ ప్రజా ప్రతినిధులు.. ఆయా మండల శాఖ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు మైనార్టీ విభాగం నాయకులు,గ్రామశాఖ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఏఎంసి చైర్మన్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి ఫేట ఏప్రిల్ 16 :** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మండల పద్మ- మోహన్ నూతన గృహన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం ఎల్లారెడ్డిపేటసర్పంచ్ ఎలగందుల నర్సింలుతో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మటి నరసయ్య వైస్‌చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఛెన్ని బాబు ఈ సందర్భంగా లబ్ధిదారులు రేవంత్ రెడ్డికి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి గౌస్ బాయ్ అంతేర్పుల గోపాల్. బుచ్చా గౌడ్ పుల్లయ్య గారి తిరుపతి గౌడ్ బింగి మల్లేశం పందిళ్ళ శ్రీనివాస్ గంట వెంకటేష్ గౌడ్. మిరియా కార్ చందు.వంగ శ్రీకాంత్ రెడ్డి. అఫ్జల్ షకీల్ గణపతి యాదవ్ సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## గుండారంలో మహిళ బలవన్మరణం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 16 :** ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామంలోని పోచమ్మ తండాలో అజ్మీర అనిత (35) గురువారం బలవన్మరణం చెందినది,మృతురాలి భర్త మస్కట్‌లో ఉంటున్నాడు.వీరికి కూతురు, కుమారుడు ఉన్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా సీనియర్ జర్నలిస్ట్ నల్లాల బుచ్చిరెడ్డి



**చురకలు ప్రతినిధి, హనుమకొండ ఏప్రిల్ 16 :** జర్నలిస్టుల సంక్షేమం మరియు వృత్తిపరమైన గుర్తింపులో కీలకమైన జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా సీనియర్ జర్నలిస్ట్ నల్లాల బుచ్చిరెడ్డి నియమితులయ్యారు. గత 24 సంవత్సరాలుగా పత్రికా రంగంలో అలుపెరుగని ప్రయాణం చేస్తున్న ఆయన అనుభవాన్ని గుర్తించిన ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉండే ఈ కమిటీలో ఆయనకు చోటు కల్పించింది.ప్రస్తుతం 'ప్రజా తంత్ర' దినపత్రికలో పనిచేస్తున్న బుచ్చిరెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా పేరుపొందారు. 2004 నుండి ప్రింట్ మీడియాలో కొనసాగుతూ, అనేక సామాజిక అంశాలపై నిశితమైన విశ్లేషణలు అందించారు.జిల్లా స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు (అక్రిడిటేషన్) మంజూరు చేయడంలో ఈ కమిటీ పాత్ర అత్యంత కీలకం.క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులను గుర్తించడం.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం. జర్నలిస్టుల సంక్షేమం మీడియా ప్రతినిధుల హక్కులు, సౌకర్యాల విషయంలో కమిటీ నిర్ణయాలు తీసుకోవడం.రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న బుచ్చిరెడ్డి వంటి సీనియర్ జర్నలిస్ట్‌ను కమిటీలోకి తీసుకోవడం పట్ల హన్మకొండ జిల్లా పాత్రికేయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి తెలిపారు. ఆయన నియామకం పట్ల పలువురు ఎడిటర్లు, రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో గ్రామాల అభివృద్ధి

**-99 రోజుల కార్యాచరణ ప్రణాళిక మండల స్థాయి సమావేశం**



**చురకలు ప్రతినిధి, ఇబ్రహింపట్నం,ఏప్రిల్ 16 :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నయని మండల అభివృద్ధి అధికారి నరేష్ కుమార్ అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్య చరణలో భాగంగా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యణ మండపంలో మండల అధికారులు, సర్పంచ్ లు,కార్యదర్శులతో మండల స్థాయి సమావేశం మండల ప్రత్యేక అదికారి నారయణ ఆధ్వర్యంలోగురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశం ముందు తెలంగాణ జాతీయ గీతం జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం అంటూ గీతాన్ని ఆలపించారు. అనంతరంప్రత్యేక అదికారి మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తుందని అన్నారు.ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మండలంలో చెప్పటిన కార్యక్రమలను వివరించారు. ఈకార్యక్రమంలో మండల అదికారులు ,సర్పంచ్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం

**-డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాలి**
**-రోడ్లపై బాధ్యతగా మెలగాలి**
**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 16 :** రోడ్డు ప్రమాదాల నివారణకు అందరం కృషిచేద్దామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం అరైవ్ - అలైవ్ కింద రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సును రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం లోని రామకృష్ణ కాలనీలో వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు .దీనికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు.రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడం ప్రమాదాలకు ముఖ్య కారణమని పేర్కొన్నారు.డ్రైవర్లు తప్పని సరిగా కంటి పరీక్షలు,శారీరక పరీక్షలు చేసుకోవాలని సూచించారు.గడువు దాటిన వాహనాలను రోడ్లపైకి రాకుండా చూడాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు . డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ మద్యం తాగి వాహనాలు నడపకుండా చూడాలని పోలీస్అధికారులు సూచించారు.వాహన దారులు బాధ్యతగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డుప్రమాదం జరిగిన గోల్డెన్ అవర్ (ఆస్పత్రికి తీసుకెళ్లే) లోపు చేయాల్సిన ప్రాథమిక చికిత్సపై ప్రజలకు అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు.మన పరిధిలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు .ఆర్టీసీ ఆర్ఎం రాజు మాట్లాడుతూ.. మనదేశం లో ఏటా రెండు లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు.సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సుల్లో వెళ్లాలని వివరించారు. రవాణా శాఖ ఉప కమిషనర్ పెద్దింటి పురుషోత్తం మాట్లాడుతూ..అతివేగం, అజాగ్రత్త,నిద్రలేమి,మైనర్లు వాహనాలు నడపడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. ఎదిగిన పిల్లలు కళ్ళముందే చనిపోతే తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదరహిత తెలంగాణకు కృషి చేయాలన్నారు.డిఎంహెచ్ఓ వెంకట రమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీపీఆర్, ప్రథమ చికిత్స పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రహవీర్ పథకానికి శ్రీకారం చుట్టాయన్నారు.ఆరోగ్యశ్రీ వర్తించే అన్ని ఆసుపత్రుల్లో రహవీర్ కింద రూ. లక్షన్నర వరకు వైద్య సహాయం అందిస్తారని వివరించారు. క్షతగాత్రులను ఆస్పత్రుల్లో చేర్చిన వారికి రహవీర్ కింద 25 వేల బహుమతి అందిస్తారని తెలిపారు.తల్లిదండ్రులకు రోడ్డు భద్రతా నిబంధనలను విద్యార్థులు వివరించాలని సూచించారు.విద్యార్థులు చేసిన నాటిక ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు, శాఖల అధికారులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా వైద్యులు సిపిఆర్ చేసే విధానం చేసి చూపించారు.

**డ్రైవర్లకు సన్మానం**

రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడిపిన జిల్లాలోని ఆర్టీసీ, లారీడ్రైవర్లతో పాటు ప్రైవేటు విద్యా సంస్థల డ్రైవర్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్డీవో మహేశ్వర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ గంగ్ర శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ వినోద్ స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేతా రెడ్డి, రోడ్డు రవాణా శాఖ , వైద్య , ఆర్ అండ్ బి అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కారిస్తా



**చురకలు విలేఖరి,కరీంనగర్, ఏప్రిల్, 16 :** వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్న చీఫ్ కమిషనర్ ఎం రఘునందన్ రావు దృష్టికి తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవి బాధ్యతలు చేపట్టిన అప్పటినుండి ఇప్పటివరకు తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ ఎం రఘునందన్ రావు దృష్టికి సమస్యలు తీసుకొని వెళ్లినప్పుడల్లా అన్ని రకాలుగా అన్ని కోణాలు చూస్తూ ఎంతోమంది ఉద్యోగులకు ఏసిటిఓ నుండి డిసిటిఓ ప్రమోషన్లు డిసిటిఓ నుండి అసిస్టెంట్ కమిషనర్ కమర్షియల్ టాక్సెస్ ప్రమోషన్లు ఇచ్చిన ఘనత చీఫ్ కమిషనర్ ఎం రఘునందన్ రావు కు పేరు దక్కిందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు వాణిజ పన్నుల శాఖలో పనిచేస్తున్న అన్ని కేటగిరీలకు సంబంధించిన ఉద్యోగుల సీనియార్టీల ను తయారు చేయించి ప్రమోషన్లు రావడానికి అవకాశం కల్పిస్తానని ఉద్యోగ సంఘాలకు హామీ ఇచ్చినారు.

# కరీంనగర్ చేరిన డిజిపి శివధర్ రెడ్డి

**-నేడు నగరంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనున్న డిజిపి**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, ఏప్రిల్ 16 :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ పోలీస్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'అరైవ్ – అలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాల 5వ రోజు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి గురువారం కరీంనగర్ చేరుకున్నారు.ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు భద్రత అవగాహన సదస్సులలో భాగంగా, రేపు (శుక్రవారం) కరీంనగర్‌లో నిర్వహించే జిల్లా స్థాయి భారీ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. నేడు కరీంనగర్ చేరుకున్న డీజీపీ గారికి జిల్లా పోలీసు యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. రాత్రికి ఇక్కడే బస చేయనున్న ఆయన, రేపు ఉదయం పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, అనంతరం రోడ్డు భద్రతపై ఏర్పాటు చేసిన సదస్సులో ప్రజలను, విద్యార్థుల ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ప్రాణం కన్నా వేగం మిన్న కాదు: రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'అరైవ్ – అలైవ్' నినాదంతో సాగుతున్న ఈ ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.నిబంధనల అమలు: హెల్మెట్ ధారణ, సీటు బెల్టు ప్రాధాన్యత మరియు మితిమీరిన వేగం వల్ల కలిగే అనర్థాలపై డీజీపీ గారు దిశానిర్దేశం చేయనున్నారు.99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో పోలీసు శాఖ పాత్రను ఆయన వివరించనున్నారు.రేపు జరగనున్న ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొంటారు.

## యువత ప్రాణాలు అమూల్యం..

# రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి

**-రాష్ట్ర అడిషనల్ డీజీపీ (సీఐడీ & ఏసీబీ) చారు సిన్హా**
**-కరీంనగర్‌లో ఘనంగా 'అరైవ్ అలైవ్' అవగాహన సదస్సు**
**-విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు, సీపీఆర్ పై అవగాహన**




**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 16 :** ప్రస్తుత సమాజంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతో మంది యువత ప్రాణాలు కోల్పోవడం అత్యంత ఆందోళనకరమని, రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని రాష్ట్ర అడిషనల్ డీజీపీ (సీఐడీ మరియు ఏసీబీ) చారు సిన్హా పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్త రోడ్డు భద్రతా వారోత్సవాలు (ఏప్రిల్ 13 నుండి 18 వరకు) జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పర్యవేక్షణలో స్థానిక అస్త్ర కన్వెన్షన్ హాలు నందు గురువారం 'అరైవ్ అలైవ్' అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చారు సిన్హా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**అడిషనల్ డీజీపీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు:**

సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణకు 'డిఫెన్సివ్ డ్రైవింగ్' అత్యంత కీలకమని చెప్పారు. ఒకరి నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు పాటించాల్సిన ప్రధాన అంశాలను ఆమె వివరించారు:

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించడం విస్మరించకూడదు.ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రాణాపాయానికి సంకేతాలు.మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడటం నేరమని హెచ్చరించారు.

**ప్రత్యేక ఆకర్షణగా సీపీఆర్ డెమో&కంటి పరీక్షలు:**

ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం విద్యార్థులకు అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడే సీపీఆర్ విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. అలాగే మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి సహకారంతో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.

**ప్రతిజ్ఞ మరియు హెల్మెట్ల పంపిణీ:**

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరితో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు విద్యార్థులకు అడిషనల్ డీజీపీ చేతుల మీదుగా ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, వేణుగోపాల్, శ్రీనివాస్ జి, మెడికవర్ ఆసుపత్రి వైద్యులు, పలువురు ఇన్స్పెక్టర్లు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

